


## నర్సంపేట పట్టణ ప్రదాత 'పెద్ది'కే మా ఓటు

### *సర్వాపురం ఎస్సీ కాలనీలో ఫ్లెక్సీలు*

నర్సంపేట రూరల్, నవంబర్ 18: నర్సంపేట పట్టణం సర్వాపురం ఎస్సీ కాలనీ ప్రజలు కారు గుర్తుకే తాము ఓటు వేస్తామంటూ ఇటీవల ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈమేరకు శనివారం స్థానికంగా పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధి ప్రదాత అంటూ కొనియాడారు.



ముచ్చింపులలో ప్రచార సభలో మాట్లాడుతున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న

## 'పెద్ది'ని మరోసారి ఆశీర్వదించాలి

### *ప్రచారంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న*

నల్లబెల్లి, నవంబర్ 18: నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆశీర్వదించాలని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండలంలోని దస్తగిరిపల్లి, ముచ్చింపుల, ముచింపుల తండాలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి, నుదుట కుంకుమ బొట్టు పెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్యంతోపాటు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌ను మంజూరు చేయించారని చెప్పారు. ఏనాడూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోని కాంగ్రెస్ నాయకులు నేడు ఓట్ల కోసం జిమ్మిక్కులు చేస్తున్నారని తెలిపారు. వారిని మండల ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రచారంలో ఎంపీపీ ఊడుగుల సునీత, సర్పంచ్‌లు బొట్ల సువర్ణ, చీకటి ప్రకాశ్, గుగులోత్ రవళి, పార్టీ మండల మాజీ కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, నాయకులు ఎల్లస్వామి, బట్టు సాంబయ్య, సురేందర్‌నాయక్, రాముమనాయక్, సమ్మయ్యనాయక్, గోల్యానాయక్, పరికి కోర్నెల్, పవన్ పాల్గొన్నారు.



శనిగరంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ముదిరాజ్‌లు

## 'పెద్ది'ని అధిక మెజార్టీతో గెలిపించాలి

### నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి

నల్లబెల్లి, నవంబర్ 18: బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి అన్నారు. మండలంలోని శనిగరంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఎన్నికల ప్రచారాన్ని పరిశీలించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ గ్రామ ముదిరాజ్‌లతో కలిసి చైర్మన్‌ను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పెద్దిని అధిక మెజార్టీతో గెలిపించడంలో ముదిరాజ్‌లు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ముదిరాజ్‌లు మరింత అభ్యున్నతి చెందాలంటే ప్రతి ఒక్కరూ పెద్దిని గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాండవుల రాంబాబు, గోనెల నరహరితోపాటు పలువురు ముదిరాజ్‌లు పాల్గొన్నారు.



నర్సంపేట పట్టణంలో 22వ వార్డులో ప్రచారం



నర్సంపేట రూరల్ : కమ్మపల్లిలో ప్రచారం



నెక్కొండ: సొసైటీ చైర్మన్ మారం రాము ప్రచారం

# ఐదేండ్లలోనే అభివృద్ధి చేసిన 'పెద్ది'

- సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- మరోసారి ఆశీర్వదిస్తే రెట్టింపు అభివృద్ధి

నర్సంపేట, నవంబర్ 18: నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ కిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జి నల్లా మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో నర్సంపేట నియోజకవర్గం పూర్తిగా వెనుకబడి పోగా, ఎమ్మెల్యే పెద్ది ఐదేండ్లుగా వేలాది కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి చేశారని తెలిపారు. సంక్షేమ పథకాలు పేదలకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేలా కృషిచేశారని చెప్పారు. ప్రజలు పెద్దిని మళ్లీ ఆశీర్వదిస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తారని తెలిపారు. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ పాల్గొన్నారు.

### దుగ్గొండిలో..

దుగ్గొండి మండలంలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం చేశారు. మందపెల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు ఇంటింటా ప్రచారం చేశారు. రాష్ట్రంలో అమలు చేసిన కల్యాణలక్ష్మి, పెన్షన్లు, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా తదితర సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు నూతనకంటి శ్రీనివాస్, సర్పంచ్ మగ్గం మహేందర్, ఉప సర్పంచ్ హేమలత, పార్టీ గ్రామ అధ్యక్షుడు భరత్, మాతంగి రాజేందర్, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముత్తోజిపేట, కమ్మపల్లి, మహేశ్వరం, చంద్రయ్యపల్లిలో..

నర్సంపేట రూరల్: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోరుతూ శనివారం మండలంలోని ముత్తోజిపేటలో సర్పంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి తాళ్లపెల్లి రాంప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ చాంద్‌పాషా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. కమ్మపల్లిలో జడ్పీటీసీ కోమాండ్ల జయ, సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, ఎంపీటీసీ వల్లుబెల్లి విజయా ప్రతాప్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కోమాండ్ల గోపాల్‌రెడ్డి, పెండ్యాల భిక్షపతి, చిలువేరు శ్రీనివాస్, పెండ్యాల మునేందర్, రాజిరెడ్డి ప్రచారం చేశారు. మహేశ్వరంలో యూత్ కన్వీనర్ పిన్నింటి దేవేందర్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జి మోతె పద్మనాభరెడ్డి, చంద్రయ్యపల్లిలో సర్పంచ్ బరిగెల లావణ్య, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, ముఖ్యనాయకులు పెద్ది తిరుపతిరెడ్డి, ఉప్పుల రాజు, వీరన్న, బరిగెల కిషోర్‌కుమార్ ప్రచారం చేశారు.



చెన్నారావుపేట కాలనీలో ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ కృష్ణారెడ్డి

### నెక్కొండలో..

నెక్కొండ: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సొసైటీ చైర్మన్ మారం రాము కోరారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో జోరుగా అభివృద్ధి పనులు సాగుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు పెద్దిని గెలిపించాలని కోరారు. ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి పాల్గొన్నారు.

### చెన్నారావుపేట కాలనీలో..

చెన్నారావుపేట: మండలంలోని చెన్నారావుపేట కాలనీలో శనివారం మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్ది మొదటిసారి గెలిచిన తర్వాత మండలంలోని ఎస్సీ కాలనీలను అభివృద్ధి చేశారని తెలిపారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లను, సీసీ రోడ్లు, లింక్ బీటీ రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. మరింత అభివృద్ధి చెందాలంటే పెద్దిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మండల యూత్ కన్వీనర్ కృష్ణచైతన్య, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, పార్టీ గ్రామ అధ్యక్షులు సాంబయ్య, శిల్పా జగదీశ్, కుసుమ నరేందర్, చిర్ర కుమారస్వామి పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్ : ముత్తోజిపేటలో..



నర్సంపేట రూరల్ : మహేశ్వరం పత్తి చేనులో..



నర్సంపేట: పదో వార్డులో ఓటు అడుతున్న నాయకులు



నర్సంపేట: దుగ్గొండి మందపెల్లిలో..



నర్సంపేట రూరల్ : చంద్రయ్యపల్లిలో..

## 'పెద్ది'కి మద్దతు ఆర్పీఐ కరపత్రాల ఆవిష్కరణ

ఖానాపురం, నవంబర్ 18: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) నాయకులు శనివారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది కోట్లాది రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. పాకాలకు గోదావరి జలాలు, నర్సంపేటకు జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాలతోపాటు అనేక అభివృద్ధి పనులను ఐదేళ్లలోనే చేపట్టారని వివరించారు. ఎంపీపీ ప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, బాలు, పూలు, రమేశ్, దేవ, కుమార్, అశోక్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

## సీఎం కేసీఆర్‌తోనే ఉద్యమకారులకు మేలు



కల్పనా

చెన్నారావుపేట, నవంబర్ 18: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ ఉద్యమకారులకు మేలు జరుగుతుందని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడ కల్పన అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఉద్యమాలు, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మళ్లీ ఆంధ్రపాలకుల మద్దతుదారుల చేతుల్లో పెట్టొద్దన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటే మరింత మేలు జరుగుతుందన్నారు.